www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 5 అక్టోబర్ 2024
5
వైఎస్ఆర్

రిజిస్ట్రార్ రాంప్రసాద్‌రెడ్డిని తొలగించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-కడప అర్బన్ : యోగివేమన విశ్వ విద్యాలయంలో లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రార్ రాంప్రసాద్‌రెడ్డిని నియమించడం దారుణమని, ప్రభుత్వం తక్షణమే ఆయన్ను తొలగించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం.చిన్న, వీరణాల.శివకుమార్ తెలిపారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 సంవత్సరంలో విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. వాస్తవమని తేలడంతో ఆయనకు క్రమశిక్షణ చర్యలు వంటివి కూడా తీసుకున్నారన్నారు. అటువంటి వ్యక్తిని మళ్లీ ఇప్పుడు యోగివేమన యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా నియమించడం అంటే విద్యా ప్రమాణాలకు తూట్లు పొడవడమే అన్నారు. ప్రభుత్వం ఇకనైనా లేదా అన్నట్లు ఇటువంటి లైంగిక ఆరోపణలు కలిగిన వ్యక్తిని రిజిస్ట్రార్‌గా నియమించడం దారుణమన్నారు. పేరు, పలుకుబడితో అక్రమ దారులలో పదవులు చేపడితే యువజన సంఘం ప్రతిఘటిస్తుందని తెలిపారు.

గాలివాన బీభత్సం

నేలకొరిగిన వరి, అరటి - లబోదిబోమంటున్న రైతులు
కుప్పకూలిన చెట్లు, రేకుల షెడ్లు

ప్రజాశక్తి - వేంపల్లె / చాపాడు

ఆరుగాలం కష్టపడి సాగుచేసిన పంటను ఆకస్మాత్తుగా సంభవించిన గాలివాన నాశనం చేసింది. గురువారం మధ్యాహ్నం వరకు ఎండలు మండిపోయాయి. ఒక్కసారిగా వాతావరణం మారి ఉన్నట్టుండి గాలి వేగంగా వీయడంతోపాటు పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో వేంపల్లె మండలంలో సాగు చేసిన వరిపంట నేలకొరిగింది. సింహాద్రిపురం మండలంలో అరటి చెట్లు కుప్పకూలాయి. చేతికొచ్చిన పంట ప్రకృతి వైపరీత్యం వల్ల తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మరో వైపు చాపాడు మండలంలోనూ గాలి వేగంతోపాటు భారీ వర్షం కురవడంతో చెట్లు నేలకూలాయి. చెట్లు విద్యుత్ తీగలపై పడడంతో రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. వివరాలు..

వేంపల్లె : కష్టపడి పండించిన వరి పంట చేతికి వచ్చే సమయంలో మబ్బులు కమ్ముకొని ఒక్క సారిగా వర్షం కురవడంతో వరిపంట పూర్తిగా నేల వాలింది. పంట దెబ్బతినడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పాపాఘ్ని నది పరివాహక ప్రాంతాలైన అలిరెడ్డిపల్లె, ఇడుపులపాయ, వేంపల్లె, తాపల్లె, కుమ్మరాంపల్లె గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో గత 5 కిందట వరి పంటలను సాగు చేశారు. కొద్ది రోజులైతే పంట చేతికి వస్తుంది. ఇలాంటి తరుణంలో ఆకస్మాత్తుగా గురువారం సాయంత్రం గాలితో కూడిన భారీ వర్షం కురిసింది. మండల వ్యాప్తంగా 1125 ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేశారు. దీంతో వెన్ను దశలో ఉన్న వరి పంట దాదాపు 100 ఎకరాల్లో నేల వాలినట్లు అంచనా వేస్తున్నారు. ఎకరాకు రూ. 40 వేలు ఖర్చు చేసి పంటను సాగు చేసినట్లు రైతులు అంటున్నారు. ఒక్క సారిగా గాలివాన రావడంతో పంట పూర్తిగా దెబ్బతిని రైతులకు నష్టం కలిగించిందని రైతులు వాపోతున్నారు. అలిరెడ్డిపల్లె, తాపల్లె, వేంపల్లెకు చెందిన కేశవ ప్రతాప్ రెడ్డి, సుజాత, విజయ్ కుమార్, వెంకట సుబ్బారెడ్డి, సుధీర్ కుమార్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి వేమిరెడ్డి, భాస్కర్ రెడ్డి, రామకృష్ణారెడ్డితో పాటు పలువురు రైతులు సాగు చేసిన వరి పంట దెబ్బతిందని పేర్కొన్నారు. వరి పంటను కాపాడుకొంటూ వచ్చే తరుణంలో వర్షం వల్ల తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం కారణంగా నష్ట పోయిన వరి పంటకు పరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బాధిత రైతులతో మాట్లాడుతున్న ఎఒ

వరి పంటను పరిశీలించిన ఎఒ

ఆకాల వర్షానికి నేలవాలిన వరి పంటను మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ పరిశీలించారు. ఒక్కసారిగా గాలితో కూడిన వర్షానికి అలిరెడ్డిపల్లె, తాపల్లె, వేంపల్లె, ఇడుపులపాయ ప్రాంతాల్లో సాగు చేసిన వరి పంట నేలవాలింది. ఈ విషయాన్ని రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి రాజేంద్రప్రసాద్ అలిరెడ్డిపల్లె, తాపల్లె గ్రామాల్లో నేలవాలిన వరి పంటను పరిశీలించారు. ఆకాల వర్షానికి దాదాపుగా 50 ఎకరాల్లో రైతులు సాగు చేసిన వరి పంట నేలవాలిందని చెప్పారు. రైతులు నైట్రోజన్ ఎరువులు ఎక్కువగా వాడి పొటాష్ ఎరువులు తక్కువగా వాడడం వల్ల తక్కువ పాటి వర్షానికే పైరు నేలవాలిందని చెప్పారు. పూర్తిగా పడి పోయిన వరి పైరుకు కాంప్లెక్స్ ఎరువులైన ఎన్ పిఎల్ ఆర్ 3444 రకానికి చెందిన పంట బరువుకు తట్టుకోలేదని అన్నారు. 50 శాతం పొట్ట దశలో ఉన్న వరి పంటకు ఎకరానికి 50 కేజీల పొటాష్, 20 కేజీలు మెగ్నీషియం సల్ఫేట్ వేసుకుంటే బరువు లేకుండా చూసుకోవచ్చు అన్నారు. అలాగే వెన్ను 50 శాతం పైన ఉంటే 0:52:34, బయోజైమ్ పిచికారి మాత్రమే చేసుకోవాలని సూచించారు. పూర్తిగా పడి పోయిన వరి పైరులో మాత్రం వెంటనే నీరు తీసివేసి ఆరబెట్టాలని కోరారు. ఆరబెట్టిన వెంటనే గింజ నాణ్యత పోకుండా 50 గ్రాముల ఉప్పును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అలాగే 2 ,3 వరి గుబ్బులను కలిపి జడ లాగా కట్టు కొట్టే రైతులు వరి పంటను కాపడవచ్చు అన్నారు. ఆకాల వర్షానికి దెబ్బతిన్న పంట వివరాలను జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు పంపిస్తామని చెప్పారు.

నేలకొరిగిన చెట్లు.. దెబ్బతిన్న ఇల్లు

చాపాడు : మండల పరిధిలో గురువారం రాత్రి గాలి వాన బీభత్సంతో అధికంగా చెట్లు నేల కొరిగాయి. మైదుకూరు– ప్రొద్దుటూరు ప్రధాన రహదారి వెంబడి చెట్లు అధికంగా నేలకొరిగాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో పెద్దపెద్ద చెట్టు కొమ్మలు విరిగి కిందపడ్డాయి. మండల పరిధిలోని ఖాదర్ పల్లి గ్రామంలో గురువారం అర్ధరాత్రి గాలి, వర్షానికి పలుచోట్ల చెట్లు నేలకొరగగా కొన్నిచోట్ల గృహాలు దెబ్బతిన్నాయి. గ్రామానికి చెందిన సి. పక్కీర్ఐ ఇంటిపై కప్పు నేలకొరిగి రేకుల షెడ్డు పూర్తిగా కూలింది. గాలివాన బీభత్సంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో రాత్రి గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. శుక్రవారం ట్రాన్స్ కో సిబ్బంది తెగిన విద్యుత్ తీగలకు మరమ్మతులు చేపట్టి సరఫరాను పునరుద్ధరించారు.

ఇంటిపై చెట్టు పడడంతో దెబ్బతిన్న ఇల్లు

నేలకొరిగిన అరటి చెట్లు

కుప్పకూలిన అరటి చెట్లు

సింహాద్రిపురం : మండలంలో శుక్రవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి అరటి చెట్లు నేలకు వాలాయి. మండల వ్యాప్తంగా రెండు సంవత్సరాల నుంచి విస్తారంగా అరటి చెట్లను సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కోత దశలో ఉన్న అరటి చెట్లు పడిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరుగా విలువిస్తున్నారు. ముఖ్యంగా గురజాల, చెర్లోపల్లి, బిదనం చర్ల గ్రామాలలో అరటి సాగులో ఉంది. గురజాల గ్రామంలోని బాలనాగిరెడ్డికి చెందిన అరటి తోటలో దాదాపు వెయ్యి చెట్లు పడినట్లు తెలిపారు. దీంతో సుమారు రూ. 4 లక్షల వరకు నష్టం జరిగినట్లు రైతులు వాపోయారు. అధికారులు చర్యలు తీసుకుని నష్టపరిహారం అందించాలని కోరారు.

పిడుగు పడి ఆవు, కోడెదూడ మృతి

పిడుగుపాటుతో ఆవు, కోడెదూడ మృతి చెందిన సంఘటన మండలంలోని బి చెర్లోపల్లె గ్రామంలో చోటుచేసుకుంది. శుక్రవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగులు పడటంతో బి.చెర్లోపల్లిలో అన్నవరం సతీష్ కుమార్ రెడ్డికి చెందిన ఆవు, కోడెదూడలు మృతి చెందాయి. పొలం వద్ద మేసి ఇంటికి తిరిగి వస్తుండగా పిడుగు పాటుకు చనిపోయాయి. సుమారు రూ. 2 లక్షలు నష్టం సంభవించిందని బాధితుడు బోరున విలపించాడు. ప్రభుత్వం తరపున సతీష్‌రెడ్డిని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

'యురేనియం' సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - వేముల : యురేనియం ప్రభావిత గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులను ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం తుమ్మలపల్లి యురేనియం ప్రాజెక్టు జనరల్ మేనేజర్ ఎం.ఎస్. రావ్, ఎజిఎం సుమన్ సర్కార్ ను మబ్బు చింతలపల్లి మాజీ సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ తుమ్మలపల్లి ప్రాజెక్టు నుంచి పులివెందులకు ఉన్న సింగిల్ రహదారిని డబుల్ లైన్లుగా మార్చాలని కోరారు.దీనివల్ల తుమ్మలపల్లి, మబ్బు చింతలపల్లి గ్రామాల మీదగా ఈ రహదారిని విస్తరిస్తే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. యురేనియం అధికారులు గ్రామాల మీద కాకుండా గ్రామాలకు దూరంగా సుమారు రూ. 50 కోట్ల పైగా సిఎస్ఆర్ నిధులతో కొత్త డబుల్ లైన్ రహదారిని నిర్మించాలని ఆలోచన చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. కొత్త రహదారిని రెండు గ్రామాల మీదగా కాకుండా దూరంగా అభివృద్ధి కుంటూ పడుతుందని చెప్పారు. ఇప్పుడు ఉన్న సింగల్ రహదారిని రెండు గ్రామాల మీదుగా డబుల్ రహదారిగా మార్చాలని, ప్రజల అభిప్రాయం లేకుండా గ్రామానికి దూరంగా నిర్మిస్తే అడ్డుకుంటామని హెచ్చరించారు. మండల కేంద్రంలోని బిసి హాస్టల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ కళాశాల, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో పేద విద్యార్థులు చదువుకుంటున్నారని, వారి ఇబ్బందులను గుర్తించి సిఎస్ఆర్ నిధులను ఉపయోగించి వసతులు కల్పించాలని కోరారు. తప్పకుండా సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి : ఎఎస్‌పి

ప్రజాశక్తి - కడప సిటీ

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కల్గిస్తాయని జిల్లా అదనపు ఎస్‌పి కె .ప్రకాష్ బాబు అన్నారు. ప్రభుత్వ వైద్య కలశాల (రిమ్స్) ఆవ రణంలో శుక్రవారం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా ఎఎస్‌పి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికీ పాఠశాలకు వెళ్లే సమయం నుంచే క్రీడలపై ఆసక్తి ఉండాలన్నారు. తాము జీవితంలో చదువుకొనేటప్పుడు చాలా సమయం క్రీడా మైదానంలోనే గడిపామన్నారు. క్రీడలు ఆస్వాదించే వారు కచ్చితంగా మా నసిక ఉల్లాసాన్ని పొందడంతో పాటు, విద్యను అభ్యసించే విషయంలో కూడా ముందుకు వెళతారన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ మాట్లాడుతూ వైద్య విద్యార్థులకు క్రీడలపై ఉన్న ఆసక్తిని గమనించి స్పోర్ట్స్ మీట్, కాలేజ్ డేలను నిర్వ హించుకునేందుకు సమిష్టిగా నిర్ణయం తీసుకున్నామన్నారు. వైద్య విద్యార్థులందరూ ఎంతో ఉల్లాసంగా పాల్గొన్నడం అభినందనీయమన్నారు. అనంతరం ఎఎస్‌పిని రిమ్స్ అధికారులు, అన్ని విభాగాల విభాగాల అధిపతులు గణంగా సత్కరించారు. స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన వారికి మెడల్స్‌ను, మెమెంటోలను ఎఎస్‌పి చేతుల మీదుగా ఇప్పించారు. కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, ఐఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్. వెంకట్రాముడు, జిఎంసి వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ విజయ్ భాస్కర్ రెడ్డి,అన్ని విభాగాధిపతులు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్స్‌ను ప్రారంభిస్తున్న ఎఎస్‌పి

వైసిపి సభ్యత్వానికి మున్సిపల్ చైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీ మున్సిపల్ చైర్మన్ మూలే హర్ష వర్ధన్‌రెడ్డి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా చేస్తున్నట్లు లెటర్‌ను తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయానికి పంపారు. ఆయన త్వరలోనే ఎన్‌డిఎ కూటమిలోకి చేరుతున్నట్లు వార్తలు జోరుగా వినిపి స్తున్నాయి. ఆయనతోపాటు పదిమంది కౌన్సిలర్లను చేరుతున్నట్లు విశ్వసనీయ సమాచారం జమ్మలమడుగు శాసనసభ్యుడు ఆదినారాయణరెడ్డి ఈ మేరకు పావులు కదుపు తున్నట్లు తెలిసింది. మాజీ మంత్రి మైసూరారెడ్డి కుమారుడైన హర్షవర్ధన్‌రెడ్డి రాజీనామా చేయడం వెనుక ఆదినారాయణరెడ్డి కుటుంబం అండగా నిలు స్తున్నట్లు తెలిసింది. మైసూరా రెడ్డి చిన్న తమ్ముడైన శ్రీనివాస్ రెడ్డి పదేళ్ల కిందట తేజ సిమెంట్ పేరున తన స్వగ్రామమైన నిడుజువ్వి గ్రామ ప్రాంతంలో లైసెన్స్ పొందారు.. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందే ఒదుకు మండలంలో నిరుద్యోగాన్ని నిర్మూలించడానికి శాసనసభ్యుడు ఆదినరాయణ రెడ్డి, మైసూరా రెడ్డితో కలిసి ఈ వ్యూహం రచించినట్లు తెలిసింది.

రాజీనామా పత్రాన్ని వెనక్కి తీసుకోవాలి : మాజీ ఎమ్మెల్యే

మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన రెడ్డి వైసిపి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తూ పంపిన లేఖను ఉపసంహరించుకుని తిరిగి పార్టీలో కొనసాగాలని ఎర్రగుంట్ల నగర పంచాయతీ కౌన్సిలర్లు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుతు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మాజీ మంత్రి మైసూరా రెడ్డిని చూసి మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ టికెట్ ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు కౌన్సిలర్లతో సంప్రదిఒచకుండా వ్యక్తిగతంగా వైఎస్ఆర్ పార్టీకి రాజీనామా చేయడం చాలా దారుణం అన్నారు. అప్పట్లో 19 మంది కౌన్సిలర్లు వైఎస్ఆర్ పార్టీ తరఫున గెలిచి మున్సిపల్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ఇప్పుడు కౌన్సిలర్లకు అందుబాటులో ఉండి వైఎస్ఆర్ పార్టీని నడిపించాల్సిన బాధ్యత హర్షవర్ధన్ెడ్డిదే అన్నారు. ఇప్పటికైనా రాజీనామా పత్రాన్ని వెనక్కి తీసుకోవాలని, లేకపోతే 19 మంది కౌన్సిలర్లు కలిసి నిరసన చేయాల్సి వస్తుందని పేర్కొన్నారు.

ట్యాంకర్లతో మంచినీటి సరఫరా

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ వెనుక వైపు ఉన్న గౌరీ నగర్ కాలనీకి వైసిపి ఎంపిటిసి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేశారు. నెల రోజులుగా కాలనీకి పంచాయతీ సిబ్బంది సక్రమంగా నీరు వదలడం లేదని శుక్రవారం ఆ కాలనీవాసులు ఎంపిటిసి మణి గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించి నాలుగు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయించారు. దీంతో ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ నెల రోజులుగా తమ ాలనీకి మంచినీరు సరఫరా అందడం లేదని పలుదపాలుగా పంచాయతీ సిబ్బందికి తెలియజేశామన్నారు. అయినా ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. ఐదు రోజుల కిందట కాలనీ వాసులమంతా పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి తమ గోడును వినిపించుకున్నట్లు చెప్పారు. మమ్మల్ని పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. ఎప్పటి నుంచో పాపాగ్ని నది నుంచి చేతి ఫిల్టర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేసేవారని చెప్పారు. ప్రస్తుతం మరమ్మతులకు గురి అవ్వడంతో పంచాయతీ పాలక మండలి, సిబ్బంది వాటిని పట్టించుకోవడం లేదని వాపోయారు. పంచాయతీ సిబ్బంది అభివృద్ధి చేయకుండా పంచాయతీ నిధులను దుర్వినియోగానికి పాల్పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజలకు ఇచ్చే కనీస సౌకర్యాలు, మౌనిక వసతులను కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

అన్నమయ్య ప్రాజెక్టు ప్రమాదంపై విచారణ!

తిరుపతి క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇకి ఆదేశాలు
త్వరలో విచారణ చేపట్టే అవకాశం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

అన్నమయ్య ప్రాజెక్టుగల్లంతు ఘటనపై విచారణకు రంగం సిద్ధమైంది. ప్రభుత్వం గురువారం తిరుపతి క్వాలిటీ కంట్రోల్ ఎస్ఇ, కడప జిల్లాకు చెందిన ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సహా పలువురు సహాయకులతో కూడిన బృందం విచారణ చేపట్టాలని ఆదేశించింది. 2021 నవంబర్ 17న అన్నమయ్య రిజర్వాయర్ మట్టికట్ట తెగిన ఘటనకు దారి తీసిన పరిస్థితులు, ఇందులో సంబంధిత ఇరిగేషన్ ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యం ఎంత, రాజకీయ నాయకులకు చెందిన ఇసుక డంపుల పాత్ర ఏమైనా ఉందా, ఉంటే ఎంత, వాస్తవంగా తుపాన్ ప్రభావిత వర్షపాతం ఎంత, రిజర్వాయర్ గల్లంతు కావడం వెనుక ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే అంశాలపై లోతుగా విచారణ చేపట్టనున్నట్లు తెలుస్తోంది. విచారణ కమిటీలో గతంలో అన్నమయ్య రిజర్వాయర్‌కు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేసిన అధికారి కూడా ఉండడం గమనార్హం. సంబంధిత విచారణాధి కారుల ఇంజినీరింగ్ అధికారుల బృందం లోతుగా విచారించనుంది. అనంతరం అన్నమయ్య రిజర్వాయర్ మట్టికట్ట తెగడానికి సంబంధించిన వాస్తవాలతో కూడిన నివేదికను చీఫ్ ఇంజినీర్‌కు అందజేయాలని ఆదేశించింది. చీఫ్ ఇంజినీర్ పరిశీలన అనంతరం ప్రభుత్వానికి కమిటీ నివేదికను అందజేసే అవకాశం ఉంది. అనంతరం విచారణ కమిటీ అందించిన నివేదికను అనుసరించి బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

వరదల్లో కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు (ఫైల్ ఫొటో)

సిపిబ్రౌన్ నూతన భవనాలను పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి- కడప అర్బన్

జిల్లాలో సుప్రసిద్ధ ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్ గ్రంథాలయ అదనపు నూతన భవన నిర్మాణాలను ఫిబ్రవరి –2025 లోపు త్వరితగతిన పనులను పూర్తి చేయాలని రహదారులు, భవనాల శాఖ, ఆంధ్ర ప్రదేశ్ విద్యా సంక్షేమ అభివృద్ధి సంస్థ ఇంజినీర్లను కలెక్టర్ శివశంకర్ లోతేటి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో సిపి బ్రౌన్ గ్రంథాలయ బోర్డు సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి బ్రౌన్ గ్రంథాలయం, భాష పరిశోధనా కేంద్రం అభివృద్ధిపై సమీక్షించారు. గతంలో గ్రంథాలయం అదనపు భవనాల నిర్మాణానికి స్థలం కొనుగోలు చేసినా, నూతన భవనాల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా, పనులు ప్రారంభించక పోవడం పట్ల కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, పాఠకులు అధిక సంఖ్యలో వచ్చి పఠన ప్రయోజనం పొందేలా సి.పి. బ్రౌన్ గ్రంథాలయం', తెలుగు భాషా పరిశోధన కేంద్రం' అని పెద్దగా ప్రాచుర్యంలోకి వచ్చేలా పేర్లు రాయించాలన్నారు. గ్రంథాలయ పాఠకులు అధిక సంఖ్యలో సభ్యత్వం పొందేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పాఠకులకు అందించే ప్రయోజనాల గురించి తెలియ చేయాలన్నారు. భవిష్య అవసరాలను గుర్తించుకుని ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. సిపి బ్రౌన్ గ్రంథాలయ నూతన భవన నిర్మాణం రించి సాంకేతిక అవసరాలు గుర్చించుకుని కంప్యూటర్లు, ఇంటర్నెట్, ప్రింటర్లు, జిరాక్స్ మొదలైన అధునాతన వసతి అధునాతన సౌకర్యాలతో గ్రంథాలయాన్ని డిజిటలైజేషన్ చేయలన్నారు. పాఠకులు ప్రశాంతంగా పుస్తక పఠనం చేసుకోవడానికి అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని, పార్కింగ్ సదుపాయాన్ని కూడా కల్పించేలా ప్లానింగ్ సిద్ధం చేయాలన్నారు. బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ గ్రంథాలయ ఆవిర్భావం, అంచెలంచలుగా ఎదిగిన తీరును, నూతన భవనాల నిర్మాణ ఆవశ్యకతను గురించి కలెక్టర్‌కు క్షుణ్ణంగా వివరించారు. సమావేశంలో రహదారులు, భవనాల శాఖ పర్యవేక్షక ఇంజినీర్లు చంద్రశేఖర్, కార్యనిర్వహక ఇంజినీర్ శ్రీనివాసరెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సంచాలాకులు డా. జి. పార్వతి, ఇన్ ఛార్జి రిజిస్ట్రార్ డా.ఆర్. రాంప్రసాద్ రెడ్డి, ఇంజినీర్లు కల్యాణి, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

యుటిఎఫ్‌లో చేరిన వారితో జిల్లా కార్యవర్గం

యుటిఎఫ్‌లో చేరికలు

ప్రజాశక్తి- కడప అర్బన్

ఇతర ఉపాధ్యాయ సంఘాలలో జిల్లా, మండల స్థాయి నాయకులుగా కొనసాగుతున్న నేతలు తమ పదవులకు రాజీనామా చేసి యుటిఎఫ్‌లో చేరారు. శుక్రవారం కడపలోని యుటిఎఫ్ భవన్‌లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు ఆధ్వర్యంలో ఇతర సంఘాలకు చెందిన నేతలు తమ పదవులకు రాజీనామా చేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన రెండు ప్రధాన ఉపాధ్యాయ సంఘాలలో జిల్లా, మండల స్థాయిలో నాయకులుగా పనిచేస్తున్న ఈరి బాల జోజి, కె.ప్రసాద్, టి.జయరాములు, ఎస్. ఆనందరావు, పి.ఎస్.వి.ప్రసాద్, బి.ప్రభాకర్, జి.బాల ఓబయ్య, ఎస్. సుమనయ్య తమ పదవులకు రాజీనామా చేసి యుటిఎఫ్ లో చేరారు. యుటిఎఫ్‌లో చేరిన నాయకులకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ లో చేరిన నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ఇతర ఉపాధ్యాయ సంఘాలలో పనిచేస్తున్న తాము యుటిఎఫ్ సిద్ధాంతాల పట్ల, విధానాల పట్ల ఆకర్షితులమై చేరామన్నారు. ఉపాధ్యాయుల, విద్యారంగ సమస్యల పట్ల రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న యుటిఎఫ్ లో చేరడం గర్వంగా ఉందన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై ఇతర సంఘాలలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నాయకులు యుటిఎఫ్ లో చేరడం పట్ల సంతోషంగా ఉందన్నారు. యుటిఎఫ్ లో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం మరింత ఉత్సాహంగా పనిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు, సహాధ్యక్షురాలు డి.సుజాత రాణి, జిల్లా కార్యదర్శులు కె.చెన్నయ్య, ఎస్.ఎజాస్ అహ్మద్, ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.ప్రభాకర్, జిల్లా మాజీ కార్యదర్శి కె.జోజయ్య, నాయకులు ఈశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కళలపై అవగాహన అవసరం : జెసి

ప్రజాశక్తి - కడప :విద్యార్థుల్లో ఆయా కళల పట్ల అవగాహన కల్పించడం కోసం కళా ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ అన్నారు. కడప కేంద్రీయ విద్యాలయంలో క్లస్టర్ లెవెల్ రాష్ట్రీయ ఎక్తా పర్వ్ కళా ఉత్సవ్–2024 శుక్రవారం ఘనంగా నిర్వహిఒచారు. కడప క్లస్టర్‌లోకి పది కేంద్రీయ విద్యాలయాల విద్యార్థులు ఈ ఉత్సవ్‌లో పాల్గొని తమ ప్రతిభను చూపారు. ముఖ్య అతిథిగా హాజరైన జెసి మాట్లాడుతూ విభిన్న సంస్కృతులతో విలసిల్లే భారతదేశంలో ఆయా కళల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, వాటిని కాపాడుకోవడం కోసం ఇలాంటి కళా ఉత్సవాలు దోహదపడతాయని అన్నారు. వివిధ ప్రాంతాల్లోని కళా ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని పిన్సిపాల్ ముకేష్ మీనా పర్యవేక్షించారు. విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆందరిని ఆకట్టుకున్నాయి. కడపతో పాటు తిరుపతి, గుంతకల్, గుత్తి, రాజంపేట, వెంకటగిరి కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు కళాఉత్సవ్‌లో పాల్గొన్నారు.

జిల్లాకు మంచి పేరు తేవాలి : కలెక్టర్

ప్రజాశక్తి - కడప : బదిలీ అయిన అధికారులు జిల్లాలో బాగా పని చేశారని ప్రశంసిస్తూ, అదే స్ఫూర్తితో బదిలీ అయిన ప్రదేశంలో కూడా బాధ్యతాయుతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా నుండి బదిలీ అయిన అధికారులకు ఆత్మీయ అభినందన వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీ అయిన అధికారులు జిల్లాలో ఎలాంటి లోటుపాట్లకు తావివ్వకుండా బాధ్యతాయుతంగా పనిచేశారని పేర్కొన్నారు. పనిచేసిన అనుభవాలను గుర్తుకు తెస్తూ చెప్పారు. జిల్లా నుంచి జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఒలు శ్రీనివాసులు, వెంకటేష్, స్పెషల్ కలెక్టర్ కౌసర్ భాను, మున్సిపల్ కమిషనర్ ఒ.వై. నందన్, జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి వెంకటసుబ్బయ్య బదిలీ అవుతున్నారని, అనంతరం కలెక్టర్ శాలువా కప్పి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఇతర జిల్లా అధికారులు సిపిఓ వెంకట్రావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

50 శాతం సబ్సిడీతో శనగలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

నాసిరకం పుచ్చులు లేకుండా నాణ్యమైన శనగ విత్తనాలు రైతులకు ఇవ్వాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎపి సీడ్స్ జిల్లా మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు విస్తారంగా శనగ పంటకు సిద్ధమవుతున్నారని చెప్పారు. రైతులకు సరిపడ శనగలు 50 శాతం సబ్సిడీతో ఇవ్వాలని పేర్కొన్నారు. గత సంవత్సరం 40శాతం సబ్సిడీతో రైతులకు శనగ విత్తనాలు మంజూరు చేశారని తెలిపారు. ఈ సంవత్సరం 25 శాతంతో శనగలు రైతులకు ఇస్తున్నారని చెప్పారు. బహిరంగ మార్కెట్లో శనగలు రూ.7200 ధర ఉందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల దగ్గర టెండర్లు వేసి రూ. 9,400 కు కొనాల్సిన అవసరం ఏమి వచ్చిందని ప్రశ్నించారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ పూర్తిగా తుడిచిపెట్టుకుని పోయిందని తెలిపారు. రబీ పంట పైనే రైతులు ఆశలు పెట్టుకున్నారని చెప్పారు. జిల్లాలో దాదాపు రెండు లక్షల ఎకరాల్లో శనగ పంటకు సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు కూడా పడ్డాయని తెలిపారు. నాసిరకం శనగలు లేకుండా నాణ్యమైన శనగలు ఇవ్వాలని కోరారు. రాజకీయాలకతీతంగా శనగ పంట వేసే ప్రతి రైతుకు శనగలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అస్పియాను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

అస్పియా హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని షా సోషల్ జస్టిస్ ఎపి స్టాండింగ్ కమిటీ సభ్యులు సుంకేసుల బాదుల్లా, జిల్లా అధ్యక్షుడు ఇబ్రహీం డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద ఉన్న హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుంగనూరులో సెప్టెంబర్ 29న అదృశ్యమైన అస్పియా(7) 4 రోజుల తరువాత శవమై దొరకడం చాలా బాధాకరమన్నారు. ఈ హత్య ఘటనను హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తీవ్రంగా ఖండిస్తోందని చెప్పారు. 4 రోజులు వరకు ఆచూకీ తెలియక హఠాత్తుగా శవంగా తేలడం పై ప్రజలందరికీ అనేక అనుమానాలు, సందేహాలు తలేత్తుతున్నారని పేర్కొన్నారు. ఆస్పియా మరణానికి కారకులను కఠినంగా శిక్షించాలని తెలిపారు. ఎన్‌డిఎ కూటమి టిడిపి ప్రభుత్వంలో మొన్న నందికొట్కూరులో బాలిక, నిన్న పుంగనూరులో ఆస్పియా, శుక్రవారం కడప చిన్నచోక్‌లో 7 సంవత్సరాలు బాలిక పై లైంగిక వేధింపులకు గురి చేసిన రవిశంకర్ ఇలా చూస్తే ఆడవారి మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో ఈ కూటమి ప్రభుత్వం విఫలమైనదని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, సెక్రటరీ ఏజాజ్‌అహ్మద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుంకేసుల బాదుల్లా

లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు శ్రీధర్

ప్రజాశక్తి - కడప అర్బన్ : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను దేవుని కడపకు చెందిన మురికి నాటి శ్రీధర్ కలిశారు. దేవుని కడప రెండో డివిజన్ లో1,101ఓట్లు మెజార్టీ వైసిపి పైన సాధించిన విషయాన్ని లోకేష్‌కు వివరించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌ను అభినందించారు.

స్టాండింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-కడప అర్బన్

నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్‌లో శుక్రవారం స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. పొందుపరిచిన అజెండా లోని అంశాలపై చర్చించి తగిన తీర్మానాలు చేశారు. నగర మేయర్ కె.సురేష్ బాబు, స్టాండింగ్ కమిటీ సభ్యులు మల్లీశ్వరి, మాధవి, సుజాత, గౌస్, జబీన్, అరుణ ప్రభ హాజరై పలు సూచనలు, సలహాలిచారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నందన్, అడిషనల్ కమిషన్ రాకేష్ చంద్రం, మేనేజర్ షకీల్, ఈ ఈ లు ధనలక్ష్మి, నారాయణస్వామి,, ఏసిపి నాగేంద్ర, డిఇలు రాజేష్, నరసింహ, కిరణ్ , వేణుగోపాల్, ఆర్.ఓ లు విజయ్ భాస్కర్ గౌడ్, కన్నయ్య పాల్గొన్నారు.

తిరుగు ప్రయాణానికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి - కడప అర్బన్

దసరా పండుగను పురస్కరించుకుని ఎపిఎస్‌ఆర్‌టిసి వారు వివిధ ప్రాంతాలలో ఉండే ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణికులు వారి సొంత ఊర్లకు తిరుగు ప్రయాణానికి ఈనెల 13 నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్‌ఎం పి. గోపాల్ రెడ్డి ఒక ప్రకటన తెలిపారు. తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులను ఈనెల 7, 8వ తేదీలలో నడుపుతూ ఉన్నట్లు పేర్కొన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్‌టిసి అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. వెబ్‌సైట్‌లో ఈనెల 5, 6 తేదీలలో సాఫ్ట్‌వేర్ ఆధునీకరణ చేస్తున్న కారణంగా బస్సు పాసులు జారీ నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 7న యథావిధిగా కౌంటర్ పనిచేస్తుందని తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

వంద రోజుల పాలనలో ఏమి చేశారో చెప్పాలి? : వైసిపి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్

వంద రోజుల్లో ఎంతో చేశామని టిడిపి నాయకులు చెబుతున్నారని, సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయో చెప్పాలని వైసిపి నాయకులు ప్రశ్నించారు. పట్టణంలోని వైసిపి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వేముల మండలం సాంబశివారెడ్డి, సింహాద్రిపురం మండలం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ వంద రోజుల పాలన లో కూటమి నాయకులు శాండ్ రీచ్‌ల్లో, హౌసింగ్ సైట్‌లలో ఉన్న వేల టన్నుల ఇసుక దౌర్జన్యంగా, అక్రమంగా రవాణా చేయలేదు అని చెప్పగలరా అని ప్రశ్నించారు. ఉచిత ఇసుక అనేది కేవలం పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమైందని పేర్కొన్నారు. నాయకులు ప్రజలకు అధిక ధరలకు ఇసుకను అమ్మిన మాట వాస్తవం కాదా పేర్కొన్నారు. బిటెక్ రవి, రాంగోపాల్‌రెడ్డి వారికి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. అధికారంలోకి రాగానే సజావుగా సాగుతున్న మైనింగ్ వ్యవస్థను, మైనింగ్ లీజు దారులను భయపెట్టి మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడిందని వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గంగాధర్ రెడ్డి, పురపాలక వైస్ చైర్మన్ హాఫీజ్, సర్వోత్తమ్ రెడ్డి, కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, రసూల్, తొండూరు మండలం రవి, మునిరెడ్డి ఉన్నారు

పవన్ కళ్యాణ్ పాలనపై దృష్టి పెట్టాలి : పిసిసి

ప్రజాశక్తి - వేంపల్లె

మాట్లాడుతున్న తులసిరెడ్డి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ డ్రామాలు మాని పాలనపై దృష్టి పెట్టాలని పిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సనాతన ధర్మం, హిందూ ధర్మం గురించి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని చెప్పారు. 'అమ్మకు అన్నం పెట్టని ప్రబుద్ధుడు పిన్నమ్మకు బంగారు గాజులు చేయిస్తా' అన్నట్లుంది పవన్ వాలకం అన్నారు. 'నేను హిందువని, నా ప్రాణం పోయే వరకు సనాతన ధర్మం కోసం పోరాడుతాను' అని పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించడం ఆత్మ వంచనకు గురి చేయడమే అన్నారు. పవన్ కల్యాణ్‌కు నిజంగా హిందూ ధర్మం, సనాతన ధర్మం పట్ల చిత్త శుద్ధి ఉంటే ముందు తన ఇంట్లో అమలు చేయాలని కోరారు. సమాజంలో హిందూ, సనాతన ధర్మం గురించి చెప్పేవారు సాధువులు, ఆధ్యాత్మిక వేత్తలు చాలామంది ఉన్నారని చెప్పారు. పవన్ కల్యాణ్ కోర్టు ధిక్కారానికి పాల్పడడమే కాకుండా సనాతన ధర్మాన్ని దూషించే వారికి కోర్టులు అనుకూలం అని వ్యాఖ్యానించడం గర్హనీయమని చెప్పారు. పవన్ కలాణ్ ప్రాయశ్చిత్తం దీక్ష అనే డ్రామా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని విమర్శించారు. గ్రామాలలో సంపద కేంద్రాలు వినియోగంలో లేక దరిద్ర కేంద్రాలుగా దర్శనమిస్తున్నట్లు చెప్పారు. గ్రామ పంచాయతీల్లో పారిశుధ్యం పడకేసిందని చెప్పారు. డయేరియా, డెంగ్యూ, మలేరియా ఎపిడెమిక్స్ సంభవిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ రోడ్లు అధ్వానంగా ఉన్నాయని చెప్పారు. విధులు, నిధులు, అధికారాలు లేక స్థానిక ప్రభుత్వాలు ఉత్సవ విగ్రహాలుగా ఉన్నట్లు చెప్పారు. అటవీ అనుమతులు రాక అనేక జాతీయ, రాష్ట్ర ప్రాజెక్టులు, రహదారులు పనులు ప్రారంభం కాలేదన్నారు. ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టి సమస్యలు పరిష్కారం దిశగా పని చేయాలని తులసిరెడ్డి కోరారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దళిత మిత్ర సంఘం నాయకులు

'దళితుల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే'

ప్రజాశక్తి - వేంపల్లె

భారత రాజ్యాంగం అమలై 74 సంవత్సరాలు అయినప్పటికీ దళితుల అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని దళిత మిత్ర సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కైపు రామాంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత పూలమాలలు వేసి భారత రాజ్యాంగం అవగాహన సదస్సుకు చెందిన కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ప్రెస్ క్లబ్‌లో ఈనెల 10న ఎపి దళిత మిత్ర సంఘం ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగం - బలహీన వర్గాల అభ్యున్నతి' పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దళితుల రక్షణకు అట్రాసిటీ చట్టాలు ఉన్నప్పటికీ భౌతిక దాడులు, ఆత్మాభిమాన దాడులు జరుగుతూనే ఉన్నాయని చెప్పారు. పాలక ప్రభుత్వాలు వారి రాజకీయ ప్రయోజనం కోసం దళితుల మధ్య చిచ్చుపెట్టి వర్గీకరణ పేరుతో పబ్బం గడుపుతున్నారని చెప్పారు. సమాజంలో ఉన్నటువంటి దళితులు గిరిజనులు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాలందరినీ, కులమతాలకు అతీతంగా, రాజకీయాలకు అతీతంగా ఐక్య కార్యాచరణ కోసం చేపట్టే రాజ్యాంగం అమలు అవగాహన సదస్సుకు మేధావులను, అభ్యుదయ వాదులు, ప్రజాస్వామ్య వాదులు, లౌకికవాదులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి చైర్మన్ బందెల రామాంజనేయులు, ఉపాధ్యక్షులు ఇల్లూరు పుల్లయ్య, కమతం రాజా, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షులు మల్లే సంటెన్న, కొమ్మెర రాజా, ఖాదర్ భాషా, దళిత నాయకులు పుల్లయ్య పాల్గొన్నారు.

క్రైం కార్నర్

13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

ప్రజాశక్తి - సిద్ధవటం

లంకమల్ల అటవీ ప్రాంతం సిద్ధవటం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో శుక్రవారం ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి ఆధ్వర్యంలో భాగంగా ఎద్దుల గుండాలు ప్రాంతంలో తనిఖీలు నిర్వహించారు. ఆ ప్రాంతంలో కొంతమంది అటవీ సంపద కొల్లగొట్టే స్మగ్లర్లు కనపడగా వారిని పట్టుకోడానికి ప్రయత్నించగా పారిపోయారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తమ కార్యాలయంలో మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో రోజువారి తనిఖీల్లో భాగంగా తమ సిబ్బందితోపాటు వెళ్లగా కొంతమంది స్మగ్లర్లు అటవీ సంపద కొల్లగొడుతూ కనపడ్డారని పేర్కొన్నారు. వారిని పట్టుకోడానికి ప్రయత్నించగా అటవీ ప్రాంతం నుంచి పారిపోయారని. ఆ ప్రాంతంలో 13 ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పాత నేరస్తుల కదిలికపై పూర్తిగా నిఘా వేగవంతం చేశామని పేర్కొన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామాల్లో సంచరిస్తే వెంటనే సమాచారం తెలపాలని తెలియజేశారు. ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ ఓబులేసు, ఎఫ్ బిఒ పెంచల రెడ్డి, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు

కడుపు నొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని గురిజాలలో కడుపు నొప్పి తాళలేక రామశేఖర(46) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎఎస్ఐ హాజీవలీ తెలిపారు. గురువారం సాయంత్రం గురజాల గ్రామ సమీపంలో వేప చెట్టుకు లుంగీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. మృతునికి భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మృతునికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

అంధకారంలో పిహెచ్‌సి

విద్యుత్ దీపాలు లేక ప్రజల అవస్థలు

బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న మహిళా వైద్య సిబ్బంది

ప్రజాశక్తి - చాపాడు

మండల కేంద్రానికి దూరంగా ఉన్న పిహెచ్‌సి అంధకారంలో కొట్టుమిట్టాడుతోంది. పైగా నైట్ వాచ్ మెన్ విధులలో లేకపోవడంతో ఆవరణలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో మహిళా వైద్య సిబ్బంది బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు. వివరాలు.. స్థానిక పిహెచ్‌సిలో కొన్ని నెలలుగా నైట్ వాచ్ మునిస్వామి డిప్యూటేషన్‌పై కడప డిఎంహెచ్ఒ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అప్పటి నుంచి పిహెచ్‌సికి నైట్ వాచ్‌మెన్ కరువయ్యాడు. స్టాఫ్ నర్స్ ఒంటరిగా రాత్రిపూట విధులు నిర్వహించాల్సి వస్తుంది. పైగా పిహెచ్‌సి ఆవరణలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో వైద్యం కోసం వచ్చే ప్రజలకు, సిబ్బందికి ఇబ్బందిగా మారింది. గ్రామానికి దూరంగా పిహెచ్‌సి ఉండడం, పైగా పంట పొలాలు ఉండడంతో విష పురుగుల బెడద అధికంగా ఉంది. ఒంటరిగా స్టాఫ్ నర్స్ విధులు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రి డోర్‌లను మూసివేసి లోపల ఉండాల్సి పరిస్థితి నెలకొంది. రోగులు ఎవరైనా వచ్చినప్పుడు కిటికీల ద్వారా వివరాలను అడిగి, వారికి వైద్యం అందిస్తున్నారు. సెప్టెంబర్ 18న పిహెచ్‌సిలో మంచినీటి పథకం ప్రారంభానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు వైద్య సిబ్బంది సమస్యను వివరించారు.

చీకటిలో పిహెచ్‌సి ఆవరణలో ఉన్న రోగులు

స్పందించిన ఎమ్మెల్యే డిఎంహెచ్ఒతో ఫోన్‌లో మాట్లాడి డిప్యూటేషన్ పై కడపలో విధులు నిర్వహిస్తున్న నైట్ వాచ్ మెన్‌ను వెంటనే రిలీవ్ చేయాలని కోరారు. ఫోన్‌లో ఎమ్మెల్యేకు నైట్ వాచ్ మెన్‌ను పంపిస్తామని చెప్పి 20 రోజులు అవుతున్నప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రాత్రి వేళలో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి రక్షణగా నైట్ వాచ్ మెన్ నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆసుపత్రి ఆవరణలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తే సిబ్బందికి రోగులకు ఉపయోగకరంగా ఉంటుంది.

ఎరువుల దుకాణాలపై ఆకస్మిక దాడులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు, ఇతర వ్యవసాయ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దాడుల్లో భాగంగా విజయలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్, వీరభద్ర ఆగ్రో కెమికల్స్, శ్రీ వెంకటేశ్వర ఆగ్రో ఏజెన్సీస్ రికార్డులను బిల్లు పుస్తకాలను, ఇన్ వాయిస్‌లను పరిశీలించారు. శ్రీ వెంకటేశ్వర ఆగ్రో కెమికల్స్‌లో రూ. 12190 సంబంధించిన ఎరువుల పత్రాలు సరిగా లేనందున అమ్మకాలు నిలుపుదల చేయాలని ఆదేశించారు. శ్రీ వీరభద్ర ఆగ్రో కెమికల్స్ రూ. 30800 బిల్లులు సరిలేనందున పురుగుల మందుల విక్రయాలను నిలుపుదల చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు చేపడుతామన్నారు. ఎరువులు, పురుగు మందులు, విత్తనాలను వ్యాపారులు రైతులకు నాణ్యమైనవి మాత్రమే అందజేయాలని పేర్కొన్నారు. నాణ్యత లేని వాటిని అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణ దా రులు రోజూ తప్పనిసరిగా రికార్డులన్నీ సక్రమంగా రాసుకొని, అమ్మినవారికి బిల్లులు ఇవ్వాలని, ఎంఆర్‌పి రేట్లకే అమ్మాలని తెలిపారు. ఏ దుకాణదారుడైన వ్యవసాయ శాఖ అనుమతి లేని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అమ్మితే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఎడిఎలు అనిత, మాధవి, ప్రొద్దుటూరు సురేష్ రెడ్డి, ఎఒ శివ శంకర్ రెడ్డి, గోవర్ధన్ పాల్గొన్నారు.

ముద్దనూరులో.. ప్రభుత్వ, వ్యవసాయ శాఖ అనుమతి లేని ఉత్పత్తులను రైతులకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ముద్దనూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకట సుబ్బయ్య డీలర్లకు సూచించారు. మండల కేంద్రంలోని ఎరువులు, పురుగుల దుకాణాలను శుక్రవారం ఎడిఎ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి తనిఖీలు నిర్వహించారు. అనంతరం స్టాక్ రిజిస్టర్లు, పలు రికార్డులు, గోడౌన్‌లో స్టాక్ నిల్వలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీలర్లు రైతులకు అవసరమైన ఎరువులు మాత్రమే విక్రయించాలన్నారు. అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లులు ఇవ్వాలని సూచించారు. ధరల పట్టిక అప్‌డేట్ చేసి ఉంచాలన్నారు. స్టాక్ బోర్డ్ రాసి ఉంచుకోవాలన్నారు. డిబిటి మిషన్ ద్వారా ఎరువులు కొన్న రైతుల వివరాలు నమోదు చేయాలన్నారు. అనుమతి లేని ఉత్పత్తులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనామక బయో ఉత్పత్తులు రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎడిఎ, ఎఒ డీలర్లకు సూచించారు.

పులివెందుల రూరల్ : మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి జి. నాగలక్ష్మి, పులివెందుల ఎడిఎ కార్యాలయ టెక్నికల్ ఎఒ సునీల్ కుమార్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేపట్టారు. డిబిటి మెషిన్‌లో ఎరువుల స్టాకు వివరాలను, స్టాక్ రిజిష్టరు , ఎరువుల గోడౌన్‌ను పరిశీలించారు. రైతులకు రబీ సీజన్‌కు అవసరమైనటువంటి ఎరువుల లభ్యతను పరిశీలించి ఎక్కడా కొరత లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఎరువులు ఏవైనా అవసరమైతే తమకు

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు

తెలియజేయాలని పేర్కొన్నారు. నకిలీ మందులు, ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కలసపాడు : మండలంలో ప్రభుత్వం నిషేధించిన ఎరువులు, మందులు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి షరీఫ్ అన్నారు. శుక్రవారం కలసపాడు మండలంలోని ఆగ్రో మందుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు అందులో ఎరువులు, పురుగు మందుల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు తనిఖీ చేశారు. వరి పంటలో సుడి దోమ, ఆకు ముడత నివారణ మందులు దుకాణాల యాజమాన్యం అందుబాటులో ఉంచారని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు..

మైదుకూరు(చాపాడు) : మైదుకూరు మండలంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఎడిఎ కృష్ణమూర్తి, మండల వ్యవసాయ అధికారి ప్రసన్న ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఇందులో భాగంగా యూరియా ధరలను ఎంఆర్‌పి రేట్లకే ఇవ్వవలసిందిగా సూచించారు. పురుగుమందులు అనుమతి లేనివి విక్రయిస్తే వారి లైసెన్సులు రద్దు చేస్తామని చెప్పారు. అనుమతి ఉన్న పురుగుమందులు మాత్రమే రైతులకు విక్రయించాలని తెలిపారు. రైతులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఒరిజినల్, డూప్లికేట్ పురుగుమందులను రైతులు నిర్ధారించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

కడప అర్బన్ : కడప మండల పరిధిలో ఉన్న ఎరువులు, పురుగుమందులు, విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి తనిఖీ చేశారు. అనుమతులు లేని పురుగుల మందులు, ఎరువులు విక్రయిస్తున్నారా అని పరిశీలించారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరకు ఎరువుల విక్రయించరాదని, బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని దుకాణాల యజమానులను ఆదేశించారు. అనుమతులు లేని పురుగుల మందులు అమ్మితే లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. జయశంకర్ ఫర్టిలైజర్స్, రైతు డిపో, వెంకటేశ్వర సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. విత్తన శాంపిల్ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు.

ముందస్తు సమాచారం ఇవ్వాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

దసరా పండుగ సందర్భంగా సెలవులకు ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు ముందస్తుగా తమకు సమాచారం అందిస్తే వారి విలువైన ఆభరణాలు, వస్తువులకు రక్షణ ఉంటామని, అవకాశం ఉన్నవారు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని డిఎస్‌పి భక్తవత్సలం ఒకప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ ఉచితంగా అందిస్తున్న లాక్డ్‌హౌస్ మానిటరింగ్ కెమెరా రక్షణ వ్యవస్థను ఉపయోగించుకోవాలని సూచించారు. దసరా నవరాత్రులు దర్శనానికి సాయంత్రం ఇల్లు వదిలి వచ్చేవారు కూడా దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీలైతే ఎవరో ఒకరు తెలిసిన వ్యక్తులను ఇంటి వద్ద ఉంచి బయటకు వెళ్లడం మంచిదన్నారు. దర్శనానికి వచ్చేటప్పుడు విలువైన ఆభరణాలు ధరించి, రద్దీ ప్రదేశాలలో తిరగటం వల్ల ఆభరణాలు పోగొట్టుకునే అవకాశం ఉందని, ఎల్‌హెచ్ఎంఎస్ కెమెరా ఉపయోగించుకోవడానికి ప్రొద్దుటూరు కమాండ్ కంట్రోల్ నంబర్ 9121100702లో కానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానీ సంప్రదించాలన్నారు.

యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-చెన్నూరు : కడప జిల్లా యుటిఎఫ్ కార్యాలయంలో చెన్నూరు మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పి శ్రీనివాసులు, అధ్యక్షులుగా యం.నాగిరెడ్డి, సహాధ్యక్షులుగా పి పార్థసారధి, ఎస్ షకీలా బేగం, ప్రధాన కార్యదర్శి ఎ. వీరనారాయణ, ట్రెజరర్‌గా కె వెంకటేశ్వర రెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా వీరనారాయణ, ఎం నాగిరెడ్డి, బి లక్ష్మీరాజా, ఎ. రంగ నాయకులు, మండల కార్యదర్శులుగా జయరాజు, రహీం, భాషా, విజయ భాస్కర్, బాలగంగాధర్ , గాయత్రీ దేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా మస్తాన్ ఉబేదుల్లా, మేరి సునీత, మునెమమ్మ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, పరిశీలకులుగా జిల్లా సహాధ్యక్షురాలు సుజాత రాణి వ్యవహరించారు. సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగిరెడ్డి, వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన పిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ బిల్లులు,పదవీ విరమణ బిల్లులు లాంటి ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్యకర్తకు సతీష్‌రెడ్డి పరామర్శ

ప్రజాశక్తి - వేంపల్లె : మండలంలోని వీరన్నగట్టుపల్లె గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కులాయప్ప ఆరోగ్యం సరిలేక పోవడంతో ఇటీవల హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఈనేపథ్యంలో శుక్రవారం వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి వీరన్నగట్టుపల్లెలోని కుళాయప్ప ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండి కాపాడు కోవాలని సతీష్ రెడ్డి సూచించారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. సమస్యలు ఉన్నప్పుడే ధైర్యంగా ఎదుర్కొన్నాలని కోరారు. ఈయన వెంట గండి దేవస్థానం చైర్మన్ కావలి క్రిష్ణతేజ, వైసిపి నాయకులు హరి, హేమద్రి రెడ్డి, దర్బార్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

డిసిసిబి నూతన కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - మైదుకూరు(చాపాడు)

మైదుకూరు డిసిసిబి నూతన కార్యాలయాన్ని కొత్తభవనంలోకి మార్చారు. డిసిసి బ్యాంకు మేనేజర్ సుబ్బారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా రైతులకు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం అన్నారు. బ్యాంక్ ద్వారా రుణాలు , లాకర్ సదుపాయం అందిస్తున్నామన్నారు. దీర్ఘకాలిక డిపాజిట్‌లపై అధిక శాతం వడ్డీ ఇస్తున్నామన్నారు. ప్రజలు డిసిసి బ్యాంకు సేవలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిసిసి సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మహత్యలు పరిష్కార మార్గాలు కావు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఆత్మహత్యలు పరిష్కార మార్గాలు కావని, ధైర్యంతో సమస్యను ఎదుర్కోవాలని మనో వికాస్ మైండ్ హెల్త్ కేర్ గైడెన్స్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ నిర్వాహకులు, మానసిక వ్యాధుల నిపుణులు ఎన్. నాగేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యంగా తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులు వారి సమస్యలను గుర్తించి, వారి ప్రవర్తన సరళిని తెలుసుకుని డిప్రెషన్, ఆందోళన, మూడ్ డిస్టర్బెన్స్‌ల నుండి బయటకు తీసుకుని రావచ్చని అన్నారు. ఇలాంటి సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ప్రత్యేకంగా కౌన్సెలింగ్ అవసరమని, యుక్త వయసులోని సమస్యలను, యూత్ కెరీర్ సమస్యలు, వైవాహిక సమస్యలతో సతమతమవుతూ ఉన్న దంపతులు, వ్యాపారవేత్తలకు డిప్రెషన్ నుంచి బయటకు రావడానికి మానసిక నిపుణులచే కౌన్సెలింగ్ తీసుకోవాలి తప్ప ఆత్మహత్యలకు పాల్పడకూడదని చెప్పారు.

ఎస్ఆర్ఐటిలో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రూరల్ పరిధిలోని సాయి రాజేశ్వరి ఇంజినీరింగ్ కళాశాలలో బెంగళూరుకు చెందిన టాప్ అకాడమీ ఎస్ఆర్ఐటిలో బిటెక్ చదువుతున్న అన్ని బ్రాంచీల వారికి సాఫ్ట్‌వేర్ డెవలపర్ ఇంటర్నెట్ ఉద్యోగాల కోసం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారని ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. సిఎస్‌సి విభాగంలో బి ముకేశ్, అజయ్ కుమార్, పిరూప, ఎం కావ్యశ్రీ, ఇసిఇ విభాగంలో టి.షేక్ సబిహ, సి సునీత, శివ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ట్రిపుల్ ఇ విభాగంలో ఎ. నికిత, డి రేణుక మొత్తం 10 మంది విద్యార్థులు ఎంపికైనట్టు సీనియర్ మేనేజర్ నవీన్ కుమార్, కో-ఆర్డినేటర్ దిలీప్ తెలియజేశారు. ఎంపికైన వారికి సంవత్సరానికి రూ. 3,4లక్షల వేతనం ఇస్తారన్నారని ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సునీల్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్ డాక్టర్ పాండురంగన్ రవి నియామక పత్రాలను అందజేశారు. ఎంపికైన విద్యార్థులను చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర రెడ్డి, హెచ్‌ఒడిలు అభినందించారు.

సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి - బద్వేలు : ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్‌ను వెంటనే అమలు చేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సుందరయ్య భవనంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కెవిపిఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సగిలి రాయప్ప, ఎం నరసింహులు మాట్లాడుతూ పేదలు కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి ఎస్‌సి, ఎస్టీల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం దీన్ని విస్మరించి వారికి అన్యాయం చేశారని, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం గుర్తింపు తీసుకొచ్చి సబ్ ప్లాన్ అమలు చేసి ఎస్సీ ఎస్టీ కాలనీలలో సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ జీకాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని, పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసి వారికి పనులు కల్పించాలని కోరారు. ముఖ్యమంత్రి గతంలో ఇచ్చిన హామీల్లో భాగంగా సబ్ ప్లాన్ వెంటనే ఏర్పాటు చేసి నిధుల విడుదల చేసి వారి కుటుంబాల్లో ఆనందం నింపాలని వారు కోరారు. సమావేశంలో కెవిపిఎస్ నాయకులు రాజగోపాల్, రవి పాల్గొన్నారు.

నూతన అధికారుల నియామకం

జిల్లాలో ఆయా మండలాలకు నూతన అధికారులు నియమితులయ్యారు. ఎంపిడిఒలు, తహశీల్దార్లు, ఎపిఎంలు, డిప్యూటీ తహశీల్దార్లు ఇలా పలువురు అధికారులు బదిలీపై మండలాల్లో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

పంచాయతీ రాజ్ డిఇగా సుధాకర్‌రెడ్డి



వేంపల్లె : పంచాయతీ రాజ్ డిఇగా సుధాకర్‌రెడ్డిని నియమించారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఆయన శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ పనుల్లో నాణ్యతపై రాజీపడే పరిస్థితి ఉండదని చెప్పారు. నిలిచి పోయిన పనులను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. డిఇగా బాధ్యతలు స్వీకరించిన సుధాకర్ రెడ్డిని కార్యాలయ సిబ్బంది కలిసి పుష్ప గుచ్ఛం అందించారు.

ఖాజీపేట ఎంపిడిఒగా దివిజా

ఖాజీపేట :ఖాజీపేట మండలం అభివృద్ధి అధికారిగా సంపతి దివిజా నియమితులయ్యారు. ప్రస్తుతం కార్యాలయం పరిపాలన అధికారిగా ఉన్న వెంకట రమణ మండలం అభివృద్ధి అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా వేంపల్లి నుంచి ఖాజీపేటకు బదిలీపై రానున్నారు. ఈమె త్వరలో ఎంపిడిఒ గా బాధ్యతలు చేపట్టనున్నారు.

చెన్నూరు ఎంపిడిఒగా కిరణ్ మోహన్‌రావు

చెన్నూరు : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా కిరణ్ మోహన్‌రావు శుక్రవారం బాధ్యులు చేపట్టారు. ఈయన సత్య సాయి జిల్లా నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం అభివృద్ధి పథంలో అందరి సహకారంలో నడిపిస్తానని అన్నారు. చెన్నూరులో పనిచేస్తున్న ఎంపిడిఒ సుబ్రహ్మణ్యంశర్మ నందికొట్కూరుకు బదిలీపై వెళ్లారు.

మైదుకూరు ఎంపిడిఒగా శ్రీధర్ నాయుడు

మైదుకూరు (చాపాడు) : మైదుకూరు మండల నూతన అభివృద్ధి అధికారిగా కె.వి శ్రీధర్ నాయుడు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చాపాడు మండల అభివృద్ధి అధికారిగా పనిచేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా మైదుకూరు ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టారు. మైదుకూరు ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా లక్ష్మి దేవి విధులు నిర్వహిస్తూ ప్రస్తుతం బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఒ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా తమను కలవవచ్చని తెలిపారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తామన్నారు.

చింతకొమ్మదిన్నె ఎంపిడిఒగా కులాయిబాబు

చింతకొమ్మదిన్నె: మండల ఎంపిడిఒగా పి.ఎం. కులాయి బాబు బాధ్యతలు శుక్రవారం స్వీకరించారు. ఈయన చిత్తూరు జిల్లా నాగలాపురం మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచారు. ఇక్కడ పనిచేసినటువంటి రవి కుమార్ రెడ్డి పదవి విరమణ చేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఇన్‌ఛార్జిగా శ్రీధర్ బాబు ఉన్నారు. ప్రస్తుతం నూతన ఎంపిడిఒగా కులాయిబాబు బాధ్యతలు చేపట్టారు. మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

చాపాడు తహశీల్దార్‌గా రమాకుమారి

చాపాడు :మండల నూతన తహశీల్దార్‌గా శుక్రవారం టి. రమాకుమారి బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలలో భాగంగా ముద్దనూరు తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తూ చాపాడుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న రవీంద్రారెడ్డి బదిలీపై కలసపాడుకు బదిలీపై వెళ్లారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ భూ సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. తహశీల్దార్‌తో పాటు డిప్యూటీ తహశీల్దార్‌గా కృష్ణారెడ్డి, రీసర్వే డిటిగా నారాయణస్వామి బాధ్యతలు చేపట్టారు. చాపాడు డిటిగా ఉన్న యామిని బదిలీపై ఎర్రగుంట్లకు వెళ్లారు. రీ సర్వే డిటి ప్రవీణ్ మైదుకూరుకు బదిలీ పై వెళ్లారు.

ఎపిఎంగా శైలజ బాధ్యతలు స్వీకరణ

ఖాజీపేట : మండలం మహిళా సమాఖ్య ఎపిఎంగా శైలజ శుక్రవారం బాధ్యతలు స్వీకరి ంచారు. గతంలో పని చేసిన వెంకట రమణ రాజు చింత కొమ్మ దిన్నె మండలానికి బదిలీ పై వెళ్లారు. కడప ప్రధాన కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న శైలజ ఖాజీపేటకు బదిలీ పై వచ్చారు. గతంలోనూ ఈమె ఇక్కడ ఎపిఎంగా పనిచేశారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

సిద్ధవటం ఎపిఎంగా ఎం.సుజాత

సిద్ధవటం :సిద్ధవటం మండల సమాఖ్య ఎపిఎంగా ఎం.సుజాత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు చెన్నూరు మండలానికి బదిలీపై వెళ్లారు. సి.కె దిన్నె మండలం పనిచేస్తున్న సుజాత ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిద్ధవటం మండలంలో డ్వాక్రా సంఘాల సభ్యులు ఏదైనా సమస్య వస్తే తమ వద్దకు తీసుకురావాలని, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. సిబ్బంది కూడా విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని పేర్కొన్నారు.

పరిసరాల శుభ్రతతో రోగాలు దూరం

ప్రజాశక్తి - ముద్దనూరు

పరిసరాల శుభ్రత పాటించడం వల్ల రోగాలు దరి చేరవని పిహెచ్‌సి విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, సూపర్ వైజర్ శోభా కుమారి అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో భాగంగా శుక్రవారం మండలంలోని ఉప్పలూరు లో పిహెచ్‌సి సిబ్బంది ఫీవర్, లార్వా సర్వే నిర్వహించారు. వారు మాట్లాడుతూ లార్వా సర్వేలో భాగంగా తొట్లు, కుండలు, నీటి డ్రమ్ములు, వీధి రోళ్లలో నీటిని పారవేసి శుభ్రం చేయించారు. అబేట్ ద్రావణం పిచికారీ చేశారు. దోమ కాటుకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. దోమ కాటు వల్ల ప్రాణాంతకమైన జ్వరాల వ్యాధి బారిన పడతారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది గంగాజ్యోతి, అపర్ణ, విజయకుమారి, ఆశా కార్యకర్తలు భారతి,శకుంతల పాల్గొన్నారు.

అక్రమ లే అవుట్లపై అవిశ్రాంత పోరాటం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జిల్లాలో ప్రత్యేకంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న అక్రమ లే అవుట్లపై తాను 2010 సంవత్సరం నుంచి అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నానని, ఇక్కడ దాదాపు 206 ఎకరాల వ్యవసాయ భూమిని ల్యాండ్ కన్వర్షన్ సర్టిఫికెట్, పంచాయతీ పరిధిలో ఉంటే పంచాయతీ అప్రూవల్ సర్టిఫికెట్లు లేకుండానే ప్లాట్లుగా విభజించి 2285 మందికి క్రయవిక్రయాలు జరిపినట్టు కెసి కెనాల్ మాజీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ ఇవి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్ యాక్టు ప్రకారం 10 శాతం భూమిని పంచాయతీల అభివృద్ధికి కేటాయించాలని, కానీ ఇక్కడ లేఅవుట్లు వేస్తున్న వారు ఈ చట్టాన్ని అతిక్రమించి క్రయవిక్రయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా పెద్దిరెడ్డి శివారెడ్డి ఆయన అనుచరులు నియోజకవర్గ వ్యాప్తంగా పలు లేఅవుట్లలో భారీ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు చేశారు. అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లగా అప్పట్లో కలెక్టర్ స్పందించి సాయి శ్రీ నగర్ లోని వెంచర్‌ను రద్దు చేశారని చెప్పారు. అయినా అధికారుల ఉత్తర్వులను బేఖాతరు చేస్తూ వెంచర్‌లోని ప్లాట్లను ఇతరులకు విక్రయించారని ఆరోపించారు. దీనిపై 2010 సంవత్సరంలో 126/2010 ఐపిసి 420 కేసు కూడా నమోదయిందని, ప్రొద్దుటూరులోని శ్రీ సాయి కృపా నగర్ 1, 2, సాయి కృప ఎంక్లేవ్, సాయి కృప కాలనీ 1, 2, సాయి ద్వారకా నగర్, సాయి దత్త నగర్‌లో పూర్తిగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించి, నిబంధనలు తుంగలో తొక్కి 206 ఎకరాలలో లేఅవుట్లు నిర్మించి ప్రజలకు క్రయవిక్రయాలు విమర్శించారు. ఇందుకుగాను అప్పటి ఆర్‌డిఒ 2018వ సంవత్సరంలో పై ఏడు లేఅవుట్లపై దాదాపు రూ. 18.19 కోట్ల అపరాధ రుసం వేశారని చెప్పారు.